చంద్రహారం

యస్. శ్రీకృష్ణారావు

[illegible]

తాళలేక విజయమీదవాలిపోయింది ఏడుస్తూ.

"కల్యాణీ! ఏమిటీ చేతకానితనం! ధైర్యంలో నీకంటె ఎక్కువ ఎవరూ లేరని అస్తమానూ శంకరం అంటూవుండేవాడు. నువ్వు యిలా ఏడుస్తే..."

"ఇప్పుడు శంకరానికి ఎల్లావుంది" అంటూ లోపలికి వచ్చింది విజయ.

ప్రక్కగదిలో మంచంమీదవున్న శంకరం దగ్గరకు వెళ్ళింది విజయ. కళ్ళుమూసుకొని మూలుగుతూ బాధపడుతున్నాడు. అతని ముఖం చూస్తే ఎంతో ఆవేదనతో బాధపడుతున్నాడని తేలికగా గ్రహించవచ్చు. అకస్మాత్తుగా కళ్ళుతెరిచాడు శంకరం. 'వదినా!' అంటూ లేవబోయాడు కాని నీరసంవల్ల లేవలేకపోయాడు. పరిస్థితిని స్పష్టంగా చూసి విజయ శంకరంవిషయంలో చాలా ఆందోళన పడింది.

"వదినా! అన్నయ్య......అన్నయ్య ఎప్పుడు...వస్తాడు? ఇక్కడికి వస్తాడా వదినా?" అతని కళ్ళు అశ్రుపూరితాలయాయి.

"నీకు ఒంట్లో బాగుండలేదని రఘు మాటలు ఆమెను చాలా బాధపెట్టాయి. నిజం చెబితే శంకరం చాలా బాధపడతాడని, అతని వ్యాధి యింకా ఎక్కువవుతుందని, అబద్ధమాడక తప్పలేదు విజయకు.

కల్యాణి, మందుకోసము పక్కగది చెప్పటానికి వచ్చినప్పుడు ఆయన యింట్లో లేరు. బహుశా యివాళ వస్తారు...ఏదో ఆఫీసుపనిమీద క్యాంపుకు వెళ్ళారు..." అని అతి మెల్లిగా విజయచెప్పింది కాని అ లోకి వెళ్లింది. విజయకూడ వెనకాలే వెళ్ళింది.

"కల్యాణీ! డాక్టరు ఎవరు?"

"డాక్టరు రామారావుగారే వచ్చి చూస్తున్నారు. ఇంతవరకు 100 రూపాయలు ఖర్చయాయి. రేపు ఏవో యింజక్షనులు, మాత్రలు కొనాలిట. కనీసము యాభయి రూపాయలైనా కావాలన్నారు. నా తమ్ముడు ఇక్కడే వుంటున్నాడుగా. వాడు పనిచేసే కంపెనీలో యాభయి రూపాయలు అడ్వాన్సు తెచ్చాడు. అది కూడ ఖర్చయిపోయింది. పూర్తిగా జ్వరము తగ్గటానికి యింకో మూడు రెండువందలు ఖర్చు అవుతాయన్నారు డాక్టరుగారు. ఎక్కడికి వెళ్ళి తేవాలో ఏమీ అర్థముకావటములేదు. ఆయన చెప్పిన మందులు కొనకపోతే చాలా ప్రమాదమని......" ఇంక మాట్లాడలేకపోయింది కల్యాణి. ఆమె కళ్లమ్మట ధారలు ధారలుగా నీళ్ళు కారాయి. ఆ దుఃఖాన్ని విజయ కూడా భరించలేకపోయింది.

అప్పటికి టైము 12-30 అయింది. విజయ తన యింటికి బయలుదేరింది. తనమెళ్ళో వున్న చంద్రహారాన్ని తీసి కల్యాణికిచ్చి 'కల్యాణీ దీన్ని నీతమ్ముడి ద్వారా ఎక్కడైనా తాకట్టుపెట్టించి శంకరానికి తగినవైద్యం చేయించు. ఆశ్చర్యపడకు. స్త్రీలకు నగలుకేవి ఆపదల నుంచి కాపాడటానికి కాని అలంకరణానికి కాదు. తర్వాత మళ్ళీవస్తాను," అంటూ అడుగు ముందుకువేసింది విజయ.

"అక్కయ్యా! ఆయనకు యిది తెలిస్తే!"

"ఫర్వాలేదు. నాతోకూడ ఆయనవచ్చి వున్నట్లయితే ఆయన యిలా పనిచేసివుండే వారు. నువ్వు ధైర్యంగా వుండు. నేను మళ్లీ చెప్తానులే"

అంటూ, విజయ తన యింటికి తిరిగివచ్చేసింది.

2

కాలము గడచిన కొద్దీ విజయకు ఖంగారు ఎక్కువౌతోంది. భయంతో వణికిపోతోంది తను చేసిన పనికి.

ఆ రోజు శనివారము. మధ్యాహ్నము రెండుగంటలకే తన భర్త యింటికి చేరుకొంటాడు. మెడలో చంద్రహారం లేకపోవటము చూచి "అది ఏది" అని అడిగితే ఏం జవాబు చెప్పాలో అర్థం కాలేదు విజయకు. దానికితోడు పొద్దున్న జరిగిన సంఘటన తనను మరింత కలవరపెడుతోంది.

పొద్దున్న సుమారు తొమ్మిది గంటలయి వుంటుంది. మామూలుగా ఆఫీసుకు వెళ్ళే ముందు భోజనానికి కూర్చున్నాడు. అప్పుడే వచ్చాడు రఘు. "మామా! శంకరానికి వారం రోజులనుంచి టైఫాయిడ్ జ్వరంట. నిన్నటినుంచి ఒళ్లెరగకుండా పడివున్నాడు. ఈ సమయంలోనైనా నువ్వు ఒకసారి వెళ్లి

చూసివస్తే చాలా బాగుంటుంది. పాపము! అతని భార్య చాలా అదుర్దాపడుతూంది. తప్పకుండా వెళ్లుమోహన్!" అని మరీ మరీ చెప్పి వెళ్లాడు రఘు.

ఆమాటలువిజయనుచాలాకలవరపరిచాయి. కాని మోహనరావు ఏ మాత్రము పశ్చాత్తాప పడలేదు. మోహనరావు ఆఫీసుకు వెళ్ళే ముందు "ఇవాళ కొంచెము తొందరగా ఆఫీసునుంచి వస్తే, యిద్దరము వెళ్ళి ఒకసారి శంకరాన్ని చూసివస్తే బాగుంటుందేమో" అని బెదురుతూ, బెదురుతూ మోహనరావుతో చెప్పింది విజయ. ఈ మాటలు అతనికి అగ్గిమీద గుగ్గిలము వేసినంత పని చేసింది.

"ఏమన్నావు? నేను వెళ్ళి వాణ్ణి చూడాలా? ఈ జన్మలో వాడి ముఖం చూడనని ఎన్నిసార్లు చెప్పాను? వాడు నాకు తమ్ముడూ కాదు. నేను వాడికి అన్నను కాదు. వాడితో సంబంధము ఆనాడే వదులుకొన్నాను. ఎల్లా ఛస్తే నాకేం!" అంటూ విసురుగా వెళ్ళిపోయాడు మోహనరావు.

భర్తను శాంతపరచి మాట్లాడాలను కొంది విజయ. కాని అందుకు సమయ సందర్భాలు కలసి రాలేదు.

"శంకరం ఒళ్లెరగకుండా పడివున్నాడుట" అని రఘు చెప్పినమాటలు విజయను దహించివేశాయి. ఏ పని మీద కూడా ధ్యాసలేదు. తనని తానే మర్చిపోయింది. తనభర్త వచ్చేలోపుగా శంకరాన్ని చూసి రావాలని నిశ్చయించుకొని, అక్కడికి వెళ్లి, అక్కడి పరిస్థితిని చూసి భరించలేక తన మెళ్ళోవున్న చంద్రహారాన్ని యిచ్చి వచ్చింది.

మోహన్‌రావు, శంకరం సోదరులు. వారి తల్లిదండ్రులు, వారి చిన్నతనంలోనే స్వర్గస్థులయ్యారు. మోహన్‌రావు పెద్దవాడు. రెండవవాడు శంకరం. ఇద్దరికీ వయస్సులో పన్నెండుఏళ్లు తేడావుంది. ఒకే గర్భాన్ని జన్మించిన యీ అన్నదమ్ము లిద్దరి గుణగణాల్లోను చాలా వ్యత్యాసముంది. మోహన్‌రావు బి. ఏ. దాకా చదివాడు. ఆతర్వాత చదువు చాలించి ఉద్యోగంలో చేరాడు. తను సంపాదించిన దానితోటే ఎట్లాగో కష్టపడి తమ్ముడికి చదువు చెప్పించాడు.

మోహనరావు ఉద్యోగంలో చేరిన కొద్ది రోజులకే వారి కుటుంబ భారము వహించిన వారి పెత్తల్లి పోయింది. కుటుంబాన్ని నడిపే "ఆడ" తోడు లేకపోయింది వారిద్దరికీ. అప్పట్లోనే విజయతో వివాహము జరిగింది మోహనరావుకు.

విజయ ఒక సామాన్య కుటుంబంలోనిది. గుణవంతురాలు, మంచి వివేకవంతురాలు కూడ. శంకరాన్ని తన సొంత తమ్ముడులాగ చూచుకొని పెంచి పెద్దచేసింది.

శంకరం బి. ఏ. ప్యాసు కాగానే, తలవని తలంపుగా ఒక పెద్దకంపెనీలో మంచి ఉద్యోగము దొరికింది. ఆదే సమయంలో ఒక లక్షాధికారి తన ఏకైక పుత్రిక అయిన కమలను పదిహేను వేల రూపాయలు కట్నముతో శంకరానికి యిచ్చి పెళ్ళి చెయటానికి యిష్టపడ్డాడు. మోహనరావు సంతోషానికి పట్టపగ్గాలు లేవు. ఆ సంబంధాన్ని ఖాయపరచితే, ఆవచ్చే వరకట్నంతో తనూ తన తమ్ముడూ కలిసి, ఏదైనా మంచి వ్యాపారం చేసి, బాగా డబ్బు గడించి, భాగ్యవంతులయి, స్వతంత్ర జీవనము చేయవచ్చని, గాలిమేడలు కట్టాడు. కాని శంకరం, వారి వీధిలోనే వున్న ఒక సామాన్య గృహస్థుని పిల్లను చేసుకోనేందుకు నిశ్చయించుకొన్నాడు.

మోహనరావు ఆ లక్షాధికారి కూతురు సంగతి అడిగినపుడు శంకరం ఎదురు సమాధానమే చెప్పాడు.

"ఇంకొకరిసొత్తు మనము తీసుకొంటే మనయింట్లో ఉంటుందా అన్నయ్యా! ఆమాత్రం మనము సంపాదించుకోలేమా! మన అదృష్టమే బాగున్నట్లయితే అంతకు వేయిరెట్లు సంపాదించవచ్చు. భాగ్యవంతుల సంబంధమే మనకు వద్దు అన్నయ్యా! మనలాంటి వాళ్ళంతా భాగ్యవంతుల సంబంధాల కోసము ఎగబ్రాకితే, మనలాటి సామాన్య కుటుంబీకులు కన్న ఆడపిల్లలగతిఏమిటి? మనకు ఒక చెల్లెలువుండి, దానిని పెళ్ళిచేసుకొనేటందుకు ఎదటివాళ్ళు వేలకొలది వరకట్నాలడిగితే నువ్వు ఏం చెప్పగలుగుతావు? అదృష్టవశాత్తు మనకు చెల్లెలు లేకపోవటము వల్ల మనము యీ విపరీతగండాన్నించి తప్పాము," అన్నాడు శంకరం.

"చాలించు నీ మెట్ట వేదాంతం. బ్రతుకు తెరువు తెలియని మూర్ఖుడా! ఏళ్ళంటే వచ్చాయేగాని లోకజ్ఞానమనేది కొంచెము కూడా నీకు లేదు" అన్నాడు కోపంగా మోహనరావు.

"నువ్వు ఏమన్నాసరే అన్నయ్యా! ఈ ఒక్కవిషయంలో మాత్రము నన్ను క్షమించు.

ఇంతవరకు నన్ను పెంచి పెద్దచేసి చదువు చెప్పించావు. ఇందుకు నీకు నేను ఎల్లప్పుడూ కృతజ్ఞుడనే. కాని, నా వివాహము మాత్రము ఒక సామాన్య కుటుంబీకుల పిల్లతోనే చేయమని నిన్ను కోరుతున్నాను. నాయందు దయయుంచి యింతకన్న ఎక్కువగా యీ విషయంలో బాధపెటవద్దు" అని ఖచ్చితంగా చెప్పేశాడు శంకరం.

విజయకూడా శంకరంతో, శతవిధాల చెప్పి చూసింది భర్త సంతోషము కోసము. ఆ విషయంలో ఎవరూ జోక్యం కలగ చేసుకోవద్దన్నాడు శంకరం. శంకరానికి యిష్టమైన సంబంధమే చేయమని భర్తను కూడా ప్రతిమాలింది విజయ. తత్ఫలితం రెండు రోజులు యింటిముఖము చూడలేదు. అప్పటినుంచి మోహనరావుకు శంకరానికి మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి.

చివరకు శంకరం నిశ్చయించుకొన్న ప్రకారము ఒక శుభముహూర్తాన కల్యాణితో కల్యాణము జరిగింది శంకరానికి. శంకరం వివాహానికి మోహనరావు వెళ్ళలేదు. విజయను వెళ్ళనివ్వలేదు. ఎంతో అన్యోన్యంగావున్న ఆ అన్నదమ్ములకు మన స్పర్థలు ఏర్పడ్డాయే యని కుమిలి కుమిలి ఏడ్చింది విజయ. అప్పట్లోనే వేరు వేరు కాపరాలుకూడా ఏర్పడ్డాయి.

శంకరం వివాహమయి, వేరుపడ్డాక అప్పుడప్పుడు తనే అన్నగారింటికి వచ్చేవాడు. తను రావటానికి అర్హతలేదని, యిక్కడికి వచ్చినట్లయితే తన మర్యాద దక్కదని ఒకనాడు ఖచ్చితంగా మోహనరావు శంకరంతో చెప్పేశాడు. శంకరానికి వివాహమయి మూడుసంవత్సరా లయింది. ఈ లోపుగా ఒక్కసారి కూడా తమ్ముడిని చూడలేదు మోహనరావు.

వ్యాపారంచేసి లక్షలకొలది లాభం గడించి స్వతంత్రజీవనము చేయాలని 'గాలిమేడలు' కట్టిన మోహనరావు, తన తమ్ముని పట్టుదలవల్ల తను ఆశించిన ఆశలు ఫలితాలు లేకుండానే నేల కూలిపోయాయనే ఉక్రోషంతో ఏవిధంగానైనా పెద్దవ్యాపారము ప్రారంభించి, బాగా లాభంగడించి తన తమ్ముడి ముఖాన పేడనీళ్ళు చల్లాలని తీర్మానించుకొన్నాడు.

అందుకని విజయ నగలు ఒక్కొక్కటే అమ్మి గుఱ్ఱపుపందెములు ప్రారంభించాడు. జరిగినదల్లా విజయ నగలు పోవటమే తను అదృష్టదేవతను వెతుక్కుంటూ వెళ్తే, దురదృష్టదేవత తనను వెతుక్కుంటూ వచ్చి తిష్టవహించింది. నగలన్నీ పోగా మిగిలినదే 'ఆ' చంద్రహారం. శంకరం వళ్లెరగకుండా పడివున్నాడని రఘు చెప్పిన మాటలు విన్నతరువాతనైనా తనభర్త మనసు మారుతుందని ఆశించింది విజయ. కాని ఆమె ఆశ నిరాశే అయింది.

3

టైము రెండుగంట లయింది. వీధిలో మాటలు వినిపించాయి విజయకు.

"ఇవాళే ఆఖరు రేస్. ఆతర్వాత యిక్కడ రేసేలేవు. ఒక్కఛాన్సుకూడా చూడు..." మూర్తి గొంతుక. తన సంసారాన్ని సర్వనాశనం చేసిన మూర్తిగొంతుక.

"లేదు. మిస్టర్ మూర్తి. ఇంకనాకా ఆశలేదు. చేతిలో దమ్మిడీకూడలేదు. ఈవారం రేసును కొనటానికి కూడా డబ్బు లేదు;" మోహన్‌రావు గొంతుక.

"ఇన్నాళ్ళు చూశావు...ఈ ఒక్కసారికి ఏదైనా తాకట్టుపెడితే సరిపోతుంది. రేపు మనగుఱ్ఱము తప్పకుండా గెలుస్తుంది. నామాటవిను. ఎల్లుండి యీపాటికి నువ్వు లక్షాధికారి వన్నమాట...అన్నట్లు... మర్చిపోయాను...సమయానికి జ్ఞాపకం వచ్చింది. చంద్రహారం వుందికదూ... ఆలోచించి చూడు. వచ్చే అదృష్టాన్ని కాలదన్నకు."

"క్షమించు మూర్తీ! నాబాధ నీకు అర్థముకాదు. అన్నీపోగా మిగిలినదే ఆ చంద్రహారము. దానిని నా చేతులతో తీయలేను"

"సరే నీ యిష్టము...తర్వాత విచారిస్తావు." అని వెళ్ళిపోయాడు మూర్తి.

భర్త తలుపు తట్టాడు.

మెడ జాగ్రత్తగా చీరకొంగులో కప్పుకొని తలుపుతీసింది విజయ. దీర్ఘాలోచనతో తనగదిలోకి వెళ్ళాడు మోహనరావు. అతి మెల్లిగా అడుగులో అడుగు వేసుకొంటూ, బెదురుతూ కాఫీ తీసుకొనివెళ్ళి బల్లమీద పెట్టి, వెనక్కు తిరిగింది విజయ.

'విజయా!' అని పిల్చాడు భర్త.

పై ప్రాణాలు పైనే ఎగిరిపోయాయి విజయకు. అయినా ధైర్యాన్ని వదలలేదు. "విజయా! అర్జంటుగా నాకు కొంచెము డబ్బు కావల్సి వచ్చింది. నిన్ను బాధపెటకూడదనే నా ఉద్దేశము. 'ఈ' ఒక్కటి కూడా నీ వంటి మీదనుంచి తీయటము నాకు ఏ మాత్రము యిష్టము లేదు. కాని యివాళ తప్పలేదు. నాకు తెలుసున్న వాళ్ళందరిని అడిగి చూశాను. ఎక్కడా కూడా అప్పు పుటలేదు. నువ్వు కోపగించుకోకుండా నిండు హృదయంతో నీ చంద్రహారాన్ని యిచ్చినట్లయితే, తాకట్టుపెటి కావలసిన డబ్బు తెచ్చుకొంటాను. జీతము రాగానే నీ చంద్రహారము నీకు తెచ్చి యిచ్చేస్తాను" అన్నాడు మోహనరావు.

విజయకు ఉన్న మతి కాస్తా పోయింది. ఆ రోజు తన కేదో మూడిందనుకొంది. తన సామర్థ్యాన్నంతా ఉపయోగించి మాట్లాడాలనుకొని—

తన మెడలోవున్న చంద్రహారాన్ని తీసి యిచ్చే భావనలో తన చేతులను మెల్లిగా మెడవద్దకు పోనిచ్చి, అకస్మాత్తుగా గొప్ప ఆశ్చర్యాన్ని తన ముఖంలో కనబర్చింది. మెడలో చంద్రహారము లేక పోవటము చూసిన మోహనరావు "విజయా చంద్రహారం ఏది?" అన్నాడు.

"అదే నేనూ ఆలోచిస్తున్నాను. చాలా ఆశ్చర్యంగా వుందే!...ఆ!...యిందాకా స్నానం చేసే టప్పుడు నీళ్ళ గదిలో గట్టుమీద పెటాను. తీసుకోవటము మర్చిపోయాను" అంటూ నీళ్ల గదివైపు వెళ్లింది విజయ. ఆమె వెనకాలే మోహనరావుకూడా వెళ్ళాడు. అక్కడ వెతుకుతున్నట్లు నటించింది. మొత్తముమీద యిద్దరూ కలసి యిలంతా వెతికారు. చంద్రహారం కనిపించక పోయేటప్పటికి మోహనరావు కోపానికి పట్టపగ్గాలులేవు. ఆ కోపానికి ఆగలేక విజయను బాదేశాడు చెయ్యిమంటెక్కేవరకు. విసురుగా యింట్లోనుంచి వెళ్ళిపోయాడు మోహనరావు.

దెబ్బలు చాలా ఘాటుగా తగలటమువల్ల స్పృహ తప్పి పడిపోయింది విజయ. కొంత సేపటికి తేరుకొంది. చాలాసేపు ఏడుస్తూనే కూర్చొంది.

సుమారు నాలుగుగంటలకు మోహనరావు మళ్ళీ యింటికి వచ్చాడు. దీర్ఘాలోచనలో మునిగిన తను, తనకోసము తెచ్చిన కాఫీతో వచ్చిన విజయను చూడలేదు. నిస్త్రాణవల్ల విజయ చేతిలోని కాఫీగ్లాసు జారికింద పడిపోయింది. ఆ శబ్దానికి మోహనరావు త్రుళ్లిపడి విజయను చూశాడు. ఎఱ్ఱగా కందిపోయి వాచిన ఆమె ముఖాన్ని చూసి మోహనరావు కళ్ళనుంచి రెండు కన్నీటిబిందువులు రాలాయి.

'విజయా!' అంటూ దగ్గరకు వచ్చాడు.

(47-వ పేజీ చూడండి)

మరియు హైదరాబాదు.

గెలుపెవరిదీ?

(17-వ పేజీ తరువాయి)

దాన్నే మొట్టికాయ వేసింది. శంకరం సుశీతో "మరి అక్కా! పదిహేనూ ఎక్కడినుండి తెస్తావే పైగా చీరకూడా కొనేశావ్" అంటే సుభ "బావదగ్గర తీసికొన్న పదిహేనుతోపాటు పందెంఓడిన పదిహేనూ కలిపి మొత్తం ముప్పై చెల్లించుకోవాలన్న మాట" అంటే అంతా నవ్వేం! సుశీ మొహం కందగడ్డలాగ ఉడికిపోతోంది. అక్కడ నిలవలేక లోపలికి పరుగు పరుగున వెళ్లిపోయింది.

భోంచేసి నాగదిలో అడుగుపెట్టబోతూ ఉంటే నా మంచంమీద డబ్బుపెట్టి నెమ్మదిగా వచ్చేస్తున్న సుశీ కనబడింది. చెయ్యి పట్టుకొని "ఏమిటి సుశీ" అన్నాను లాలనగా. "గెల్చావుగా" అంది ఏడుపురాబోయే కంఠంతో. గడ్డం పట్టుకొని తల ఎత్తాను. "పదిహేనుతో సరిపెడదామనుకొన్నావా?" అంటూ మెరుస్తున్న కనకాంబరం చీరవైపు చూశాను. "క్షమించు బావా' అంటూ కళ్లు జలపాతాలు చేసేసుకొంది. "పిచ్చిపిల్లా" అంటూ "ఇక నెల్లాళ్ళలో ఈచీరతోపాటు నిన్నూ, నీ సర్వస్వమూ నేను గెల్చుకొంటున్నాను తెలుసా?" అని "ఇంత కష్టపడతావని తెలిస్తే అసలు చూపించకపోదును సుశీ! ఊరికే చెప్పేదానికంటే చూపిస్తే తమాషాగా ఉంటుందని......అయినా నువ్వే కాదుగా; నేనూ అది కాటిలైటే అనుకొన్నా...ఛీ ఛీ...ఇంత సిల్లీ విషయానికెవరైదా ఏడుస్తారా...ఏడవకు" అన్నాను.

అంతలోకి సుభ అటు రాబోతూ ఉండడం గమనించిన సుశీ నీటిబిందువులతో మిలమిల్లాడుతున్న పెద్దకళ్ళ నొకసారి నావైపు మెరిపించి, 'తప్పు' అన్నట్లు ముక్కుమీద వేలు పెట్టుకొని సూచించి, పరుగెత్తింది.

"ప్రణయ జ్యోతులు వెలిగించవోయ్" అన్న సత్యం మాటలు జ్ఞాపకం వచ్చాయి. పెళ్ళికాకుండానే దివ్యానుభూతిని కలిగించిన మా బెలూన్ కాటిలైటుకి ధన్యవాదాలర్పించుకొన్నాను మనస్సులోనే.

★

చంద్రహారం

(23వ పేజీ తరువాయి)

విజయ చేతులు పట్టుకొని 'విజయా! మధ్యాహ్నము నేను నీ విషయంలో మృగప్రాయంగా ప్రవర్తించాను. ఇంకెన్నడూ అటువంటి పనిచేయను. నన్ను క్షమించగలవా విజయా!...'అంటూ వెక్కివెక్కి ఏడ్చాడు మోహనరావు. ఈ మాటలు విన్న విజయకు తన బాధ దుఃఖాన్ని మర్చిపోయి చిరునవ్వుతో భర్తను ఓరడించింది.

"విజయా! పొద్దున్న ఆఫీసుకు వెళ్ళిన దగ్గర్నుంచి నా మనస్సులో ఏదో చెప్పలేని ఆందోళన కలిగింది. శంకరం ఎదురుగా వచ్చి క్షమించమని కోరినట్లు—ఆ విషయా లన్నీ జ్ఞాపకము వచ్చాయి. ఆఫీసులో ఏమీ పని చేయలేకపోయాను. ఇంటికి వచ్చిన వెంటనే నీ చంద్రహారాన్ని తాకట్టుపెట్టి, డబ్బు తెచ్చి, డాక్టరు జగన్నాధరావుగారినికూడా తీసుకొని శంకరం యింటికి వెళ్దామనుకొన్నాను. వాడి జ్వరం పూర్తిగా తగ్గిపోయేదాకా మనము అక్కడే వుండి, ఆ తరువాత యిదివరకులాగునే అందరమూ కలసి ఒకే యింట్లో వుండాలనుకొన్నాను. ఇన్నాళ్లు వాణ్ణి చూడకుండా ఎల్లా వుండగలిగానో నాకే తెలియదు. వాడు డబ్బు లేక చాలా అవస్థపడుతుంటే చూడలేక రఘు యాభయి రూపాయలు యిచ్చాడుట. ఇవాళైనా వెళ్ళిచూడమని, వాడు నాకోసం కలవరిస్తున్నాడని, రఘు మరీ మరీ చెప్పాడు. తీరా యింటికి వచ్చేటప్పటికి చంద్రహారం పోవటముతో నాకు మతిపోయింది. నాకు తెలుసున్నవాళ్ళందరినీ మళ్ళీ వెళ్ళి అప్పుకోసం బ్రతిమాలాను. కాని ప్రతివాడూ 'నెలాఖరు' అన్నవాడేకాని ఏమి యిచ్చిన పాపాన పోలేదు. డాక్టరు ఫీజు చెల్లించలేక కల్యాణి చాలా బాధపడుతోందిట" ... ఇంక మాట్లాడలేకపోయాడు.

ఎక్కడో...కలలో...విన్నట్లుగావుంది విజయకు. తన భర్తేనా తనతో మాట్లాడుతున్నదని ఆశ్చర్యపడింది. తను చంద్రహారాన్ని అడిగింది రేస్ కోసంకాదని శంకరం కోసమేనని గ్రహించి తన భర్తలోని మార్పుకు విజయ చాలా సంతోషించింది. వెంటనే భర్త కాళ్ళమీద పడి "నేనొక విషయం చెప్తాను, కోపగించుకోరు కదా!' అంది.

విజయను లేవదీసి "జన్మలో ఇంకెవరిమీద కోపగించుకోను. నీ మీద ఒట్టు. చెప్పు," అన్నాడు మోహనరావు.

"మీరు పొద్దున్న ఆఫీసుకు వెళ్ళిన తరువాత నేను శంకరాన్ని చూడటానికి వెళ్లాను. కల్యాణి తనబాధంతా చెప్పింది. వాళ్ల పరిస్థితి చూడలేక మీ తరఫున మన చంద్రహారాన్ని కల్యాణికి ఇచ్చి, ఎక్కడేనా తాకట్టు పెట్టించి కావలసిన మందులన్నీ కొనిపించమని చెప్పివచ్చాను. నిజము చెబితే మీరు కోపగించుకొంటారని భయపడి మీతో చంద్రహారము పోయిందని అబద్ధమాడాల్సివచ్చింది. మీతో చెప్పకుండా స్వతంత్రించి నే నీపని చేసినందుకు నన్ను క్షమించండి," అంది వినయంగా విజయ.

"విజయా! ఎంత వివేకవంతురాలివి! నిన్ను అర్థంచేసుకోలేక నిన్ను చాలాకష్టపెట్టాను. నీకున్న జ్ఞానము, దూరదృష్టి, తెలివి తేటలు నాకు వున్నట్లయితే నేను ఏనాడో బాగుపడి వుండేవాడిని. చాలా మంచిపని చేశావు. బయలుదేరు శంకరం ఇంటికి. ఇకనుంచీ అంతా కలసి ఒకే ఇంట్లో వుందాము. నువ్వు నాతో చెప్పకుండా కల్యాణికి చంద్రహారము ఇచ్చినందుకు నీ కిదేశిక్ష" అంటూ ఆమెను గాఢంగా కౌగలించుకొన్నాడు మోహనరావు. "చాల్లెండి మీ చిలిపిచేష్టలూ మీరూను" అంటూ పట్టు విడిపించుకొని, బట్టలు మార్చుకొనేటందుకు లోపలికి వెళ్లింది విజయ.

★

పెప్స్
గొంతు
మరియు
గుండె
బిళ్లలను
మీరు
సేవించేయడల
మీ దగ్గు త్వరితంగాపోవును
ఒక పెప్స్‌ను చప్పరించి, నొప్పిని పోగొట్టుచూ గొంతు నొప్పిని, రొమ్ము పడిశెమును, దగ్గు లేక జలుబును కలిగించే క్రిములను చంపునట్టి చర్యను జరిపే అందరి శమనకర ఆవిరులను ఆస్వాదించండి. పెప్స్ తక్షణ శమనమును శీఘ్రనివారణను గలిగించును.

ఇందులో హానికర ఓషధులు లేవు పిల్లలకు సురక్షితంగా ఇవ్వవచ్చును.
రొమ్ము పడిశెములు, గొంతు నొప్పి, పడిశెము, అధిక కఫము జలుబులు, దగ్గులను త్వరితంగా నివారించును
మందుల వ్యాపారులందరివద్ద అమ్మబడుచున్నవి.
సి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.
FPY-54 TEL.
సోల్ ఏజెంట్లు : దాదా & కంపెనీ, 86, నైనప్పనాయక్ వీధి, మద్రాస్-8